ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

**Tuesday, February 8th, 2011**



ఎందులోనూ తీసిపోం: జానపద నృత్యంలో యువత



విద్యార్థుల... డొళ్లు కుణిత ప్రదర్శన

# మేం చిందేస్తే...

## ◆ ఆటపాటలతో హోరెత్తిన యువత ◆ ఘనంగా అభినయ ఉత్సవాలు



భరతనాట్య ప్రదర్శన



**బెంగళూరు, న్యూస్‌టుడే**

విద్యార్థులు, యువతలోని ప్రతిభను గుర్తించేందుకు ఇక్కడి జైన్ కాలేజ్ నిర్వహించిన అభినయ-2011 ఆటపాటలు, యువత కేరింతలతో ఉత్సాహంగా సాగింది. ఆది, సోమవారాల్లో జరిగిన ఈ ఉత్సవాల్లో నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. రాయల చరిత్ర, తుగ్లక్ నాటికలు, సంప్రదాయ నృత్యాలు, విచిత్ర వేషధారణలు, వివిధ భారతీయ నృత్యరీతులు, చిరునాటికలు, ఏక పాత్రాభినయనాలు, యక్షగానం, ఆధునిక శైలి నృత్యం తదితరాల్లో సాగిన పోటీల్లో యువ బృందాలు పోటీపడి ప్రతిభను చాటుకున్నాయి.

రంగస్థల ప్రముఖులు రామకృష్ణ, జస్వంత్ దేశాయ్, సుధా బెళవాడి, రవీంద్ర దివాకర్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రముఖ గాయని కవితా కృష్ణమూర్తి నేతృత్వంలోని లాస్య బృందం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పోటీల్లో జైన్ కళాశాల, క్రైస్ట్ కాలేజ్, సెయింట్ జోసెఫ్ విద్యార్థులు ఎక్కువ పురస్కారాలను అందుకున్నారు.

